## పేదల కోసమే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



కైలాష్‌నగర్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

అమీర్‌పేట్, అక్టోబర్ 4: ఏ చిన్న శుభకార్యం చేసుకోవాలన్నా ఫంక్షన్ హాళ్లకు లక్షల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితుల నుండి పేదలకు ఉపశమనం కలిగించేందుకే మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. రూ. 3.30 కోట్ల వ్యయంతో సనత్‌నగర్ డివిజన్ కైలాష్‌నగర్‌లో నిర్మిస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మంత్రి తలసాని బుధవారం ఉదయం కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి, బస్తీ అధ్యక్షులు బోగి బాల్‌రాజ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కైలాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ కేవలం రూ. 15 వేల చెల్లించి ఈ మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాళ్లను ఉపయోగించుకునేలా ఏర్పాట్లు జరుగుతాయని వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంలో బన్సీలాల్‌పేట్, బేగంపేట్‌లలో ప్రజలు వినియోగించుకుంటుండగా తాజాగా సనత్‌నగర్‌లో మూడవ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను కైలాష్‌నగర్‌లో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్‌లో మంచినీటి సమస్య తలెత్తకుండా రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టినట్టు గుర్తు చేశారు.

**మంచినీటి కొత్త పైపులైన్లు..**

డివిజన్‌లోని ఏకేగౌడ ఫంక్షన్ హాలు సమీపంలో, నీమ్‌కర్‌నగర్‌లలో మంచినీటి పైపులైను నిర్మాణ పనులతో పాటు లైట్‌సన్ హోటల్ సమీపంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి తలసాని శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణాలతో ఇటీవలి వరకు తలెత్తిన డ్రైనేజీ సమస్యలతో పాటు మంచినీటి సరఫరాలో లోప్రెషర్ సమస్యలు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సమీ ఉల్లా, సంతోష్ సరఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు తుది జాబితా విడుదల

జూబ్లీహిల్స్,అక్టోబర్ 4: తుది జాబితాలో ఓటర్లు తమ పేర్లు పరిశీలించుకోవచ్చని జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నోటిఫికేషన్‌ను యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌ఓలు కమల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## వయోధికుల ప్రయోజనాలకు పెద్దపీట

అమీర్‌పేట్, అక్టోబర్ 4 : వయోధికుల సంక్షేమానికి మంత్రి తలసాని పెద్దపీట వేస్తున్నారని ఎస్‌ఆర్‌నగర్ రాయల సేవా సమితి అధ్యక్షులు ఆర్.సి.కుమార్ పేర్కొన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురై గత కొద్ది రోజులుగా ఇబ్బందులు పడుతున్న తన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేందుకు తన నివాసానికి వచ్చి ఎటువంటి అత్యవసర వైద్య సహాయానికైనా తానున్నానంటూ భరోసా కల్పించిన మంత్రి తలసానికి ఆర్.సి.కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు తన సతీమణితో కలిసి మంత్రికి జ్ఞాపికను బహూకరించారు.

## నేటి నుంచి మంత్రి ప్రచార రథం ప్రారంభం

బేగంపేట్ అక్టోబర్ 4: పద్మారావునగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. వెస్ట్ మారేడ్‌పల్లి తన నివాసం వద్ద మంత్రి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. నేటి నుంచి ఈ రథం సనత్‌నగర్ నియోజకవర్గంలో తిరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశం రాజు, బాలరాజ్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, బాబురావ్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావునగర్‌లో అధికారుల పర్యటన

బన్సీలాల్‌పేట్: బస్తీబాట కార్యక్రమంలో భాగంగా పద్మారావునగర్‌లోని ప్రధాన రహదారిలో బుధవారం కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్‌లు పర్యటించారు. గాంధీ దవాఖాన వెనకవైపు మార్గంలో కొంత కాలంగా గుర్తు తెలియని వ్యక్తులు, ట్రావెల్స్ సంస్థలు వారి వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారని, వాటిని తొలగించాలని స్థానిక పలు అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. స్పందించాన కార్పొరేటర్ మాట్లాడుతూ అక్రమ పార్కింగ్ లేకుండా చూస్తామన్నారు



జవహర్‌నగర్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తదితరులు



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హేమలత, బీఆర్‌ఎస్ నాయకుడు లక్ష్మీపతి

# దసరా కానుక ‘బతుకమ్మ చీరలు’

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్**

వెంగళరావునగర్/జూబ్లీహిల్స్/బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 4 : ఆడబిడ్డలకు దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలను తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. బుధవారం వెంగళరావునగర్ డివిజన్,జవహర్‌నగర్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల్, గర్షకుర్తి, సిరిసిల్ల, జమ్మికుంట, జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల, ధర్మపురిలోని చేనేత కార్మికులకు చీరెలను నేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించిందని..ఇప్పటికే చీరల తయారీ పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

**ఆడపడుచులకు ఆత్మీయ కానుక**

సీఎం కేసీఆర్ ఆడపడుచులకు ఆత్మీయతతో బతుకమ్మ కానుకలు అందిస్తున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా అర్హులైన మహిళలందరికీ బతుకమ్మ కానుకలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ హిమబిందు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బతుకమ్మ చీరల పంపిణీ ప్రారంభం**

తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ కోసం మహిళలకు సీఎం కేసీఆర్ ఒక సోదరుడిగా ప్రతి ఏడాది చక్కటి చీరలను బహుమతిగా అందజేస్తున్నారని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, విజయ్‌పాల్, శ్రీలక్ష్మి, పద్మ, లావణ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రి తలసాని జన్మదిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బేగంపేట్ అక్టోబర్ 4: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను రేపు (శుక్రవారం )ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో మంత్రి నివాసం వద్ద మంత్రి అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి బర్త్‌డే వేడుకలకు సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్‌ను తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అరుణశ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతై...మంత్రి బర్త్‌డే వేడుకల సందర్భంగా రాంగోపాల్‌పేట్‌లోని జీరాలో అన్నదానం, హోమం చేపిస్తున్నట్టు తెలిపారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎర్రగడ్డ, అక్టోబర్ 4: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి తనత వంతుగా కృషి చేశానని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.48 లక్షలతో చేపట్టనున్న సీవరేజీ పైప్‌లైన్ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని ఓల్డు సుల్తాన్‌నగర్, నగరాజ్‌నగర్, నేతాజీనగర్‌లలో ఈ పనులకు సంబంధించిన శిలాఫలకాలను గోపీనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వెనుకబడ్డ డివిజన్లను గుర్తించి శాఖల అధికారుల సమన్వయంతో దశలవారీగా అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లటం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సంజీవ, గంట మల్లేష్, దాసి శ్రీకాంత్, రొంపి ప్రభాకర్, మహ్మద్‌అహ్మద్, మహ్మద్‌ముస్తాక్, దారాసింగ్, బాలు, రొంపి బాలకృష్ణ, కల్యాణి, కవిత, జులేక, సయ్యద్‌రసూల్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం**

అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల పునరుద్ధరణ పనుల కోసం రూ.45 లక్షలతో చేపట్టిన పనులకు, మసీదుగడ్డలో మురుగునీటి పైపులైన్ కోసం రూ.48 లక్షల పనులు, సాయి దర్శిని టిఫిన్ సెంటర్, సూపర్ మార్కెట్ వద్ద మురుగునీటి పైపులైన్ రూ.55 లక్షల పనులు, ఏ 54 నుంచి ఏ 35 లైనులో కొత్త వాటర్ పైపులైన్ పనుల కోసం రూ.36 లక్షలతో చేపట్టిన పనులకు, మధురానగర్ హెచ్ బ్లాక్‌లో మురుగునీటి పైపులైనుకు రూ.13 లక్షలతో చేపట్టిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

## కానిస్టేబుల్ ఇంటికే కన్నం

**బీరువాలోని బంగారం, వెండి నగలు అపహరించుకెళ్లిన దొంగలు**

వెంగళరావునగర్, అక్టోబర్ 4 : తాళం వేసి ఉన్న కానిస్టేబుల్ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి బంగారం, వెండి నగలు అపహరించుకెళ్లిన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. మధురానగర్ ఎస్.ఐ. సాయినాథ్‌రెడ్డి కథనం ప్రకారం రహ్మత్‌నగర్‌లో 8వ బెటాలియన్ పోలీస్ కానిస్టేబుల్ సామ్రాజ్ (31) నివాసముంటుంటారు. ఈ నెల 2న రాత్రి తమ కుటుంబంతో కలిసి ఘట్‌కేసర్‌లోని ఫంక్షన్‌కు బయల్దేరారు. తిరిగి ఆ మర్నాడు ఈనెల 3న సాయంత్రం ఇంటికి వచ్చి డోర్ తెరిచి చూడగా..డోర్ విరిగిపడి ఉంది. బీరువా తెరిచి చూడగా అందులో దాచిన తులంన్నర బంగారు ఆభరణాలు, 35 తులాల వెండి నగలన్నీ చోరీకి గురైనట్లు గ్రహించి బాధితుడు కానిస్టేబుల్ సామ్రాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్ పోలీసులు చేరుకుని అక్కడ లభించిన వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగ మహిళలకు వృత్తి నైపుణ్యంలో ఉచిత శిక్షణ

జూబ్లీహిల్స్,అక్టోబర్4: నిరుద్యోగ మహిళలకు వృత్తి నైపుణ్య ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నోబుల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డి.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులైన 18–35 వయోపరిమితి కలిగి విభిన్న ప్రతిభావంతులైన మహిళలకు 45 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పవర్‌మేక్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించనున్న ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని నగరంలోని అంబర్‌పేట్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు 79972 22229/ 88863 02244 ఫోన్ నంబర్‌లలో సంప్రదించాలన్నారు.